ప్రజాశక్తి
బుధవారం 20 నవంబరు 2024
5
శ్రీకాకుళం

23న జెడ్‌పి సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ఈనెల 23న జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశాన్ని జెడ్‌పి సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలకు సమావేశం నిర్వహించనున్నారు. దీనిపై జెడ్‌పి సిఇఒ శ్రీధర్ రాజు ఇప్పటికే అన్ని ప్రభుత్వ శాఖలకు సమాచారమిచ్చారు.

విద్యుత్ భారాలు వేయొద్దు

- ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలి
- రైతుల పాలిట ఉరితాళ్లుగా స్మార్ట్ మీటర్లు
- విద్యుత్ శాఖ కార్యాలయాల వద్ద వామపక్షాల ధర్నా

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

గత ప్రభుత్వం పలురూపాల్లో మోపిన విద్యుత్, ఇతర భారాలను తగ్గిస్తామని... కరెంటు ఛార్జీలు పెంచబోమని టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీకి విరుద్ధంగా ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలను మోపుతోందని సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు డి.గోవిందరావు, చాపర వెంకటరమణ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.కృష్ణమూర్తి విమర్శించారు. ట్రూ అప్ ఛార్జీలు, విద్యుత్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా జిల్లాలోని పలు మండలాల్లో విద్యుత్ శాఖ కార్యాలయాల వద్ద వామపక్షాలు మంగళవారం ధర్నాలు చేపట్టాయి. ఇందులో భాగంగా శ్రీకాకుళం నగరంలోని ఇపిడిసిఎల్ సర్కిల్ కార్యాలయం వద్ద ధర్నాలో వారు మాట్లాడారు. రైతులు, ప్రజల పాలిట ఉరితాళ్లుగా మారనున్న విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక ప్రభుత్వ కార్యాలయాలకు ముందుగా ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించారని తెలిపారు. ప్రస్తుతం చిన్న, మధ్యతరగతి వ్యాపార సంస్థలతో సహా నివాసాలకూ వీటిని పెడుతున్నారని చెప్పారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించడం కొనసాగుతోందన్నారు. వైసిపి ప్రభుత్వం పంపుసెట్లకు మీటర్లు బిగించడాన్ని ప్రతిపక్షంలో ఉండగా తెలుగుదేశం, జనసేన తీవ్రంగా వ్యతిరేకించాయని, మీటర్లు పగులగొట్టాలని ఆ పార్టీల నాయకులు పిలుపునిచ్చారని గుర్తుచేశారు. అదానీ, షిర్డీసాయి సంస్థలతో కుమ్మక్కై రూ.వేలాది కోట్ల అవినీతికి పాల్పడి ఒప్పందాలు చేసుకొని మీటర్లు పెడుతున్నారని నాడు ఆరోపించారని తెలిపారు. నేడు కూటమి ప్రభుత్వం మాట తప్పి మీటర్ల ఒప్పందాలను కొనసాగిస్తూ స్మార్ట్ మీటర్లను పెట్టడం ప్రజలను వంచించడమేనన్నారు. ప్రీపెయిడ్ స్మార్ట్‌మీటర్ల వల్ల ముందుగానే డబ్బు చెల్లించి రీఛార్జ్ చేయించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. బ్యాలెన్స్ పూర్తి కాగానే విద్యుత్ సరఫరా నిలిచిపోయి, పేదలకు అంధకారమే మిగులుతుందన్నారు. మరోవైపు ప్రతి మీటర్‌కు అయ్యే వ్యయం 96 నెలల పాటు వాయిదాల పద్ధతిలో వేలాది రూపాయలు వినియోగదారుల నుంచే వసూలు చేస్తారని చెప్పారు. విద్యుత్ అధికంగా వినియోగించే రాత్రివేళల్లో అధిక రేట్లు వసూలు చేయడం ద్వారా ప్రజల నడ్డివిరిచే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. వ్యవసాయ ఉచిత విద్యుత్‌కు ఎసరు పెట్టేందుకే పంపుసెట్లకు మీటర్లు బిగిస్తోందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి నాడు వైసిపి, నేడు తెలుగుదేశం, జనసేన పార్టీలు ఈ మీటర్లను కొనసాగిస్తున్నాయని విమర్శించారు. ట్రూ అప్ ఛార్జీల పేరుతో ఇప్పటికే రూ.17 వేల కోట్ల భారం మోపుతోందన్నారు. ట్రూ అప్ ఛార్జీలను రద్దు చేయాలని, స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై ప్రభుత్వం పునరాలోచన చేసి, అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన చేయాలన్నారు. ధర్నాలో సిపిఎం నాయకులు కె.నాగమణి, అల్లు మహాలక్ష్మి, ఆర్.ప్రకాష్, కొత్తకోట అప్పారావు, కె.సూరయ్య, ఎ.లక్ష్మి, ఎం.గోపి, మహేష్, సిపిఐ నాయకులు యం.యుగంధర్, శ్రీను, ఎల్.బాబూరావు, చిక్కాల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం : రణస్థలంలో రామతీర్థం కూడలి వద్ద సిపిఎం నాయకులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిహెచ్.అమ్మ న్నాయుడు, పోలాకి ప్రసాదరావు, వెలమల రమణ, హరిబాబు, బైరెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జి.సిగడాం : మండల కేంద్రంలో నిర్వహించిన ధర్నాలో సిపిఎం నాయకులు పోలాకి ప్రసాదరావు, వెలమల రమణ, రేగాన శివుడు, కరగాన అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి రూరల్ : విద్యుత్ కార్యాలయం వద్ద సిపిఎం నాయకులు ధర్నా నిర్వహించిన అనంతరం విద్యుత్ అసిస్టెంట్ ఇంజినీర్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎన్.షణ్ముఖరావు, కొల్లి ఎల్లయ్య, బగాది వాసుదేవరావు, బొంతు ధర్మారావు, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సిపిఎం ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్, నిమ్మక అప్పన్న, రమేష్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం : ఇపిడిసిఎల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న వామపక్షాల నాయకులు

కొత్తూరు : వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

టెక్కలి రూరల్ : వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

జి.సిగడాం: ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

రణస్థలం : ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

స్వచ్ఛ శ్రీకాకుళం లక్ష్యం

- మహిళలకు పింక్ టాయిలెట్లు
- మిషన్ మోడ్‌లో కమ్యూనిటీ మరుగుదొడ్లు
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

స్వచ్ఛ శ్రీకాకుళం అందరి లక్ష్యం కావాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా బలగలోని చంద్రయ్య కాలనీ, ఆదివారంపేట సమీపంలో మోడల్ టాయిలెట్లను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ స్ఫూర్తితో శ్రీకాకుళంలో స్వచ్ఛత వైపు అడుగులు వేస్తూ ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. నగరంలో 26 కమ్యూనిటీ మరుగుదొడ్లు ఉంటే, 14 మాత్రమే వినియోగంలో ఉన్నాయని, మిగిలిన 12 మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి మహిళకు గౌరవం దక్కే విధంగా ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకునేందుకు మిషన్ మోడ్‌ను అమలు చేస్తున్నామని చెప్పారు. మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు నిర్వహణ బాధ్యతను దృష్టిలో పెట్టుకుని రన్నింగ్ వాటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మహిళా డిగ్రీ కళాశాల, లైబ్రరీ భవనం, డై అండ్ నైట్ కూడలి వద్ద మహిళల కోసం పింక్ మరుగుదొడ్లు నిర్మిస్తామన్నారు. శ్రీకాకుళంలో కమ్యూనిటీ మరుగుదొడ్లను మెట్రో సిటీ తరహాలో నిర్మిస్తామన్నారు.

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న మరుగుదొడ్లను వినియోగించాలన్నారు. మిగిలిన వాటికి రన్నింగ్ వాటర్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 700 కమ్యూనిటీ మరుగుదొడ్లు మంజూరు కాగా, 140 పూర్తి చేశామని చెప్పారు. మిగిలినవి త్వరితగతిన పూర్తి చేయాల్సి ఉందన్నారు. మరుగుదొడ్లు ఏవిధంగా వాడాలనే అంశంపై ప్రతి ఊరిలో శిక్షణ ఇస్తామని చెప్పారు. మన టాయిలెట్ - మన గౌరవం అనే నినాదంతో మరుగుదొడ్ల వినియోగంపై శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రసాద్ వివరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను కేంద్రమంత్రి సందర్శించి సేంద్రియ ఎరువుల తయారీ విధానం, విక్రయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య కార్మికులను సత్కరించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల మంజూరు పత్రాలను పలువురు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ కె.సాయి ప్రత్యూష, డిపిఒ కె.భారతి సౌజన్య, జెడ్‌పి సిఇఒ శ్రీధర్ రాజు, డ్వామా పీడీ సుధాకర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఎహసాన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులపై పటిష్ట నిఘా

ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం, సోంపేట

బెల్టు షాపుల ఏర్పాటుపై పటిష్ట నిఘా పెట్టాలని ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ డి.శ్రీకాంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇచ్ఛాపురం, సోంపేటలోని ఎక్సైజ్ స్టేషన్లలో మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బెల్టు షాపులు పెడితే నిర్వాహకులపై కేసులు నమోదు చేసి బైండోవర్ చేయాలని ఆదేశించారు. మద్యం దుకాణదారులు ఎటువంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడకుండా చూడాలని సూచించారు. పెండింగ్ కేసులు తగ్గించాలని, ఛార్జిషీట్ దాఖలు చేయాలని ఎక్సైజ్ సిఐలు దుర్గాప్రసాద్, బేబీకి సూచించారు. అనంతరం పురుషోత్తపురం వద్ద ఆంధ్రా-ఒడిశా సరిహద్దు చెక్‌పోస్టును తనిఖీ చేసి, అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. ఒడిశా నుంచి నాటుసారా, మద్యం అక్రమ రవాణా కాకుండా వాహన తనిఖీలను విస్తృతం చేయాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు. సరిహద్దులో నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : సరిహద్దు చెక్‌పోస్టును పరిశీలిస్తున్న ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి

పట్టుబడిన బైక్‌ల చోరీ ముఠా

- 20 ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- ఆరుగురు నిందితుల అరెస్టు
- ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ఆమదాలవలస గేటు వద్ద పోలీసుల తనిఖీల్లో ద్విచక్ర వాహనాల చోరీ నేరగాళ్లు పట్టుబడ్డారు. వారి నుంచి సుమారు రూ.15.50 లక్షల విలువ చేసే బైకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఎస్‌పి కె.వి మహేశ్వరరెడ్డి వెల్లడించారు. ఆమదాలవలస పోలీస్ స్టేషన్‌కు వచ్చిన సమాచారంతో ఎస్ఐ వెంకటేష్ తన సిబ్బందితో కలిసి ఆమదాలవలస గేట్ స్కూల్ జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా, గతంలో పలు నేరాలకు పాల్పడిన జడ్యాడ సోమేశ్వరరావు, సప్ప హరిష్, మదాసు ధనుష్ ఆ మార్గం నుంచి వెళుతుండగా వారిని ఆపి విచారించారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం, వెంకయ్యపాలెంకు చెందిన మైలపల్లి అర్జునరావు ఏ పనీ చేయకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. ఈయన మెట్టక్కివలసలో ఇళ్లు అద్దెకు తీసుకుని నివాసముంటున్నాడు. పాత నేరస్తులు కారుణ్య జగదీష్, జడ్యాడ సోమేశ్వరరావు, సప్ప హరిష్, మదాసు ధనుష్‌కు డబ్బులు, రూమ్ ఇచ్చి వారితో రాత్రివేళలో మోటార్ సైకిళ్ల దొంగతనాలు చేయించేవాడు. దొంగిలించిన వాటిని ఆంధ్రాలో విక్రయిస్తే పట్టుబడతామని, ఒడిశాలో అమ్మితే ఎవరికీ దొరకమని భావించి ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా మినిగాన్‌కు చెందిన తన స్నేహితుడు దారపు శేషగిరి, సరుబుజ్జిలి మండలం తురకపేటకు చెందిన తన బంధువు ఏరుపల్లి బాలాజీ సాయం తీసుకున్నాడు. దొంగిలించిన మోటార్ సైకిళ్లను ఒడిశాలో అమ్మడానికి ప్రయత్నించేందుకు వెళ్తున్న తరుణంలో మంగళవారం ఉదయం 11 గంటలకు గంటలకు అమదాలవలస గేట్ వద్ద పట్టుబడ్డారు. వీరి నుంచి 20 మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మోటారు సైకిళ్లలో ఆమదాలవలస, కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్ల పరిధిలో చెరో ఐదు, శ్రీకాకుళం రూరల్ పిఎస్, విజయనగరం వన్ టౌన్, విశాఖపట్నం త్రీటౌన్, లావేరు, ఎచ్చెర్ల పోలీస్‌స్టేషన్ల పరిధిలో చెరొకటి చోరీకి గురైనవి దొరికాయి. మరో ఐదు మోటార్ సైకిళ్ల వివరాలు తెలియాల్సి ఉంది. పట్టుబడిన నిందితుల్లో సోమేశ్వరరావు, ధనుష్ జిల్లాకు చెందిన వారు కాగా... అర్జునరావు, హరీష్ విజయనగరం ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. వీరితో పాటు అనకాపల్లి జిల్లాకు చెందిన వై.బాలాజీ, గజపతి జిల్లాకు చెందిన డి.శేషగిరి అరెస్టయ్యారు. ఈ కేసులో నిందితునిగా ఉన్న జగదీష్ డ్రగ్స్ కేసులో పట్టుబడి అంపోలు జైలులో ఉన్నాడని, అతన్ని అరెస్టు చేయాల్సి ఉందని ఎస్‌పి తెలిపారు. వీరిలో శ్రీకాకుళం, విజయనగరం, బొబ్బిలి పోలీస్ స్టేషన్ల పరిధిలో జె.సోమేష్‌పై ఐదు, జగదీష్‌పై ఏడు కేసులు, సప్ప హరీష్‌పై మూడు కేసులు నమోదయ్యాయి.

పోలీసులను ప్రశంసించిన ఎస్‌పి

బైకుల చోరీకి పాల్పడిన దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీసులను ఎస్‌పి ప్రత్యేకంగా అబినంధించారు. శ్రీకాకుళం డిఎస్‌పి సిహెచ్.వివేకానంద ఆధ్వర్యంలో కేసును ఛేదించిన ఆమదాలవలస సిఐ సత్యనారాయణ, ఎస్ఐ వెంకటేష్, కానిస్టేబుళ్లు ఎన్.రాధాకృష్ణ, టి.శ్యామలరావు, వి.బాలకృష్ణను అభినందించారు.

స్వాధీనం చేసుకున్న బైక్‌లను చూస్తున్న ఎస్‌పి మహేశ్వర రెడ్డి

పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల విరాళం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

శ్రీకాకుళం నగరంలోని ఎన్‌టిఆర్ మున్సిపల్ హైస్కూల్ అభివృద్ధికి 1966 సంవత్సర పూర్వ విద్యార్థుల బృందం రూ.1.34 లక్షల విరాళాన్ని అందించింది. పాఠశాల ఆవరణలో ఈ మొత్తాన్ని పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు వి.జి.కె మూర్తికి సభ్యులు అందజేశారు. పాఠశాలలో అవసరాలు, అభివృద్ధి కోసం సభ్యులంతా కలిసి ఈ డబ్బులను సేకరించారు. పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు సిహెచ్.బాపయ్య పంతులు, ఎల్. రామలింగస్వామి, పేర్ల నరసింగరావు తదితరులకు ఈ సందర్భంగా మూర్తి ధన్యవాదాలు తెలిపారు. తమకు అక్షర భిక్ష పెట్టిన పాఠశాలకు ఎంత చేసినా రుణం తీర్చుకోలేమని సభ్యులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో యు.వి రమణ, ఎ.నరసింగరావు, తెలుగు రామారావు, ఎ.రామ్మోహనరావు, పి.మల్లేశ్వరరావు, సంఘం ప్రతినిధులు జె.ఎస్.ఎస్ ప్రకాష్, ఎం.ప్రభాకరరావు, కె.ఫల్గుణరావు, టి.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విరాళాన్ని అందిస్తున్న ఎంహెచ్ స్కూల్ పూర్వ విద్యార్థులు

ఐటిడిఎ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో గిరిజనుల సంక్షేమానికి ఐటిడిఎను మెళియాపుట్టి కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి డిమాండ్ చేశారు. ఇదే డిమాండ్‌పై నగరంలోని అంబేద్కర్ కూడలి వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల పునర్విభజన సమయంలో సీతంపేట ఐటిడిఎ పార్వతీపురం మన్యం జిల్లాలోకి వెళ్లిపోయిందన్నారు. దీంతో జిల్లాలోని గిరిజనులకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లాకు ఐటిడిఎ ఏర్పాటు చేయాలని, మెళియాపుట్టి అన్ని మండలాలకు భౌగోళికంగా దగ్గరగా ఉంటుందన్నారు. ఇందుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో మెళియాపుట్టి కేంద్రంగా ఐటిడిఎ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీనిచ్చారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరి ఐదు నెలలైనా ఈ హామీ అమలుకు నోచుకోలేదన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే బలమైన ఆదివాసీ ఉద్యమాలు నిర్మిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు ఎస్.గణేష్, కృష్ణ, బి.కృష్ణారావు, సవర శోభన్, సిహెచ్.భాస్కరరావు, వేణు తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న గిరిజనులు

ఆదిత్యుని హుండీ ఆదాయం

రూ.68.85 లక్షలు

శ్రీకాకుళం అర్బన్ : అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలోని హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త ఇప్పిలి జోగసన్యాసిరావు, ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, దేవాదాయశాఖ అధికారులు, గ్రామస్తుల సమక్షంలో లెక్కింపు చేపట్టారు. 84 రోజులకు గానూ నోట్లు రూపేణా రూ.67,09,160, చిల్లర రూపేణా రూ.1,76,540 మొత్తం రూ.68,85,700 ఆదాయం వచ్చిందని ఆలయ ఇఒ వై.భద్రాజీ తెలిపారు. 25 గ్రాములు బంగారం, 1.600 కేజీల వెండి, విదేశీ మారక ద్రవ్యం నోట్ల రూపేణా యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా: డాలర్లు 5, లీరసి :15, నేపాల్: 50, డిరామ్స్: 10, కాంబోడియా: నాయరా 500 వచ్చాయని తెలిపారు.

‘సూర్య ఘర్’ లక్ష్యాలను అధిగమించాలి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

పిఎం సూర్యఘర్ నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో అధిగమించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు బాధ్యత వహించాలన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి జిల్లా, మండలస్థాయి అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు శాఖలకు సంబంధించిన అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సూర్య ఘర్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇపిడిసిఎల్ ఎస్ఇ కృష్ణమూర్తి జిల్లాలో చేపడుతున్న సూర్య ఘర్ పనులను వివరించారు. అపార్ ప్రక్రియకు సంబంధించి పుట్టినతేదీ ధ్రువపత్రం, ఆధార్ తప్పులను సరిచేసి ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దీనిపై మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంఇఒలు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఆర్‌డిఒలు సమీక్షలు చేపట్టి గృహ నిర్మాణాలు వేగవంతమయ్యేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. అధికారుల వైపు నుంచి కోర్టు కేసులు పెండింగ్‌లో ఉండరాదని స్పష్టం చేశారు. ఆర్‌డిఒలు సమీక్షలు చేపట్టి గృహ నిర్మాణాలు వేగవంతమయ్యేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. పల్లె పండుగ వారోత్సవాలలో శంకుస్థాపన చేసిన సిసి రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. పనుల పురోగతిపై ప్రతిరోజూ సమీక్షా సమావేశం నిర్వహించాలని జెడ్‌పి సిఇఒని ఆదేశించారు. గత నెలలో శంకుస్థాపన చేసిన నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీశారు. ప్రగతిలో నిర్లక్ష్యం వహించిన వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పన్నుల వసూలు ప్రక్రియ వేగవంతం చేయడంతో పంచాయతీల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు.

రీ సర్వేపై నిర్వహించిన గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ ఆదేశించారు. గ్రామస్థాయిలో చేపట్టిన పనులపై రోజు వారీ నివేదికలు పంపాలన్నారు. ప్రభుత్వ పెట్రోల్ బంకుల ఏర్పాట్లకు స్థలాల గుర్తింపుపై చేపడుతున్న పనులపై ఆరా తీశారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, కొవ్వాడ ఉప కలెక్టర్ లక్ష్మణమూర్తి, కెఆర్‌సి ఉప కలెక్టర్ పద్మావతి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి కోరాడ త్రినాథస్వామి, జిల్లా పంచాయతీ అధికారి కె.భారతి సౌజన్య పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

IN THE HONOURABLE COURT OF THE 1ST ADL. DISTRICT JUDGE AT SRIKAKULAM.
E.P. 95/2018 IN A.R.C. 577/2014

BETWEEN:
M/s Shriram City Union finance Ltd having its Registered office at 123, Angappa Naiken street Chennai and having its Administrative office At 3-6-478, 4th floor Anand Estates Liberty road Himayath nagar, Hyderabad, having its branch Office at Srikakulam Represented by its GPA Sri K.V. Ramana, now represented by its GPA Holder Sri K. Vasu. ...Decree Holder
AND
Paidi Lakshmana Rao & Another ...Judgement Debtor
To
R1) Paidi Lakshmana Rao,S/o Syamala Rao, R/o D.No.19-21, Yerukulapeta, Ponduru Mandal. Srikakulam District 532001.
R2) Paidi Kalyani, W/o Lakshmana Rao, R/o D.No. 19-21, Yerukulapeta, Ponduru Mandal, Srikakulam District 532001.

AGAINST WHOM IT HAS BEEN EXECUTION IS SOUGHT AGAINST THE JDR NO.2

వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని పై నెంబరు అమలులో అవార్డు సొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టే నిమిత్తం పైన ఉదహరించిన న్యాయస్థానంలో తేది 06-12-2024 ఉదయం గం॥ 10.30 ని॥ల నుండి సాయంత్రం 5 గం॥ల మధ్య కాలంలో బహిరంగంగా వేలం వేయబడును. కావున కావలసినవారు ఆ సమయంలో వేలంలో పాల్గొన వచ్చునని ఇందుమూలంగా తెలియపర్చడమైనది.

PETITION SCHEDULE FILED BY THE DECREE HOLDER MOST RESPECTFULLY SHOWETH AS FOLLOWS:

Srikakulam District, Ponduru Sub-District, Ponduru, Yerukulapeta Village site measuring 168 Sq.yards covered by S.No.359 situated at Ward no.19, Ponduru, Yerukulapeta Village, Ponduru Panchayat & Mandal together with building bearing assessment No.2392 and bounded by:**East :** Land of Vendors, **South:** Raja Margam, **West:** Site of Ch.Rami Naidu, **North:**Common passage between this property and Chintada Lakshsmana Rao.

DHR value : 20,00,000/-
Amine Value : 30,00,000/-
Hearing date : 06.12.2024
Further Hearing date : 13.12.2024

MANCHU JANARDHANA RAO, Advocate
Jami Thota, Visakha 'A' Colony, Srikakulam Town & Dist.
Ph. No : 9849178948, 9704986271, 9866509590, 9849824246

వినతిపత్రం అందజేస్తున్న ఐద్వా నాయకులు

మరుగుదొడ్లు, కాలువలు శుభ్రం చేయాలి

కమిషనర్‌ను కోరిన ఐద్వా నాయకులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని 23వ వార్డు చల్ల వీధిలో ఉన్న సామూహిక మరుగుదొడ్లు, వీధి కాలువలు శుభ్రం చేయాలని ఐద్వా జిల్లా కన్వీనర్ అల్లాడ లక్ష్మి, నగర కన్వీనర్ శ్రీదేవి పాణిగ్రహి కోరారు. ఈ మేరకు నగరపాలక సంస్థ కమిషనర్ ప్రసాద్‌ను మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా సామూహిక మరుగుదొడ్ల నిర్వహణ అధ్వానంగా తయారైందన్నారు. అందువల్ల ఆ ప్రాంతంలో ఈగలు, దోమలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలు పలుమార్లు విన్నవించుకున్నా అధికారులు స్పందించడం లేదని వాపోయారు. పేదలు ఎక్కువగా నివాస ముంటున్న ఆ ప్రాంతంలో 75 కుటుంబాలు కాలకృత్యాలకు వీటిపైనే ఆధార పడుతున్నారని పేర్కొన్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు ఎక్కువగా ఉన్న వీధిలో అపరిశుభ్రత వల్ల రోగాలు వ్యాప్తిచెంది ఇబ్బందుల పాలు అవుతున్నారని వివరించారు. కాలవల్లో పూడికలు పేరుకుపోవడంతో మురుగు నీరు ఇళ్ల ముందు చేరుతోందని, వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ కె.నాగమణి, మహిళా సంఘం నాయకులు ఎ.లత, డోల లక్ష్మి, ఎం.లక్ష్మి, కె.భవానీ పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో ముగ్గుల పోటీలు

మెళియాపుట్టి : ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి- మెళియాపుట్టి

స్థానిక శాఖాగ్రంథాలయంలో వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించి నట్లు గ్రంథాలయాధికారి ఆర్.అనురాధ తెలిపారు. ముఖ్య అతిథులుగా మెళియాపుట్టి ప్రభుత్వ వైద్యాధికారులు అలేఖ్య, గ్రీష్మ పాల్గొన్నారు. ముందుగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఆమె ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ భారతి, హేమలత, నీలిమ పాల్గొన్నారు.

ఆమదాలవలస : పట్టణంలోని బొడ్డేపల్లిపేటలో ఉన్న శాఖాగ్రంథాలయంలో గ్రంథాలయాధికారి అన్నెపు కోటేశ్వరరావు ఆధ్వర్యాన విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో 30 మంది వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొని పలు రకాల ముగ్గులను వేశారు. న్యాయ నిర్ణేతలుగా సిహెచ్.సుధారాణి ఎస్.లక్ష్మి జి.నవ్యశ్రీ, ఎ.హేమ వ్యవహరించారు.

బూర్జ: బూర్జ గ్రంథాలయంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముందుగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి కె.సునీత, సచివాలయ సిబ్బంది, మహిళా కానిస్టేబుల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి గ్రంథాలయ కార్యదర్శి బుర్రి కుమార్‌రాజు, డిప్యూటీ లైబ్రేరియన్ వివిజిఎస్ శంకరరావు, అసిస్టెంట్ లైబ్రేరియన్ పి.వి.భాస్కరరాజా, సిబ్బంది కళ్యాణి, వరలక్ష్మి, ప్రత్యూష, రామ్మోహన్, గణేష్‌లు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

కొత్తూరు : స్థానిక శాఖాగ్రంథాలయంలో ఎంపిపి, విజ్ఞాన భారతి, మహర్షి విద్యాలయ ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముందుగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి టి.ఇందిర, విశ్రాంత ఉద్యోగి శ్రీరాములు పాల్గొన్నారు.

పొందూరు: స్థానిక శాఖాగ్రంథాలయంలో లైబ్రేరియన్ సిహెచ్.వెంకటేష్ ఆధ్వర్యాన విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో పలు తరగతులకు చెందిన 35 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

పలాస : స్థానిక శాఖాగ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి గ్రంథాలయాధికారి వై.రాంబాబు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో శోభారాణి, పద్మ, భాగ్యలక్ష్మి ధనలక్ష్మి సుశీల పాల్గొన్నారు.

కొత్తూరు : స్థానిక శాఖాగ్రంథాలయంలో ఎంపిపి, విజ్ఞాన భారతి, మహర్షి ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. అలాగే మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి టి.ఇందిర, విశ్రాంత ఉద్యోగి శ్రీరాములు పాల్గొన్నారు.

టెక్కలి : గ్రంథాలయంలోని పోటీతత్వ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ చింతాడ లక్ష్మీబాయ్ అన్నారు. ఈ మేరకు గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలకయాధికారి బి.రూపావతి పుస్తకాలు ప్రదర్శన చేపట్టారు. అలాగే మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గొండేల సుజాత, అంగన్వాడీ కార్యకర్త త్రివేణి, సహాయకులు అమ్మనమ్మ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నాణేల ప్రదర్శన

పొందూరు : ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థినులు

టెక్కలి : పుస్తక ప్రదర్శనను పరిశీలిస్తున్న ఎంపిడిఒ లక్ష్మీబాయి

లావేరు : లావేరు శాఖాగ్రంథాలయంలో జాతీయ అవార్డు గ్రహీత, విశ్రాంతి ఉపాధ్యాయులు అలిగి దూళికేశ్వరరావు పాత నాణేలు, 1770 నుంచి 2024 వరకు మనదేశంలో తయారైన 40 రకాల నోట్లు, 1835 నుంచి నాటి అణా, పరకాలతో పాటు ద్వాపర యుగం నాటి నాణాలను ప్రదర్శనలో ఉంచారు. ఇతర దేశాలకు సంబంధించిన కరెన్సీ నోట్లు డాలర్లు ప్రదర్శించారు. తొలుగ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి స్థానిక పోస్టుమాస్టర్ ఎ.లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కారక్రమంలో గ్రంథాయలాధికారి మురపాక శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, సహాయకులు వీరభద్రుడు పాల్గొన్నారు.

నదులు అనుసంధానం చేస్తే సస్యశ్యామలం

శాసనమండలిలో ఎమ్మెల్సీ రామారావు

ప్రజాశక్తి- కవిటి

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామారావు

జిల్లాలో చివరి నియోజకవర్గమైన ఇచ్ఛాపురానికి తాగు, సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని శాసనమండలి వేదికగా ఎమ్మెల్సీ నర్తు రామారావు కోరారు. ఈ మేరకు స్పెషల్ మెన్షన్ పీరియడ్‌లో మంగళవారం రామారావు ఈ అంశాన్ని ప్రస్తావించారు. జిల్లాలో అపారమైన వనరులు ఉన్నాయని, వాటిని వినియోగించుకుంటే సస్యశ్యామలం అవుతుందని మండలి దృష్టికి తీసుకెళ్లారు. మండల చైర్మన్ మోషేన్ రాజును ఉద్దేశిస్తూ, 'అధ్యక్షా... మీకు తెలుసు, మా నియోజకవర్గం ఒకప్పుడు మీ జిల్లా మాదిరి నిత్యం సస్యశ్యామలంగా ఉండేది. కొబ్బరి, జీడి మామిడి పంటలతో ఒకవైపు... పచ్చని పైరుతో మరోవైపు కళకళలాడేది. కానీ, ప్రస్తుతం, చీడపీడలు ఒకవైపు, ప్రకృతి వైపరీత్యాలు మరోవైపు అన్నదాతను ఆందోళనకు గురిచేస్తున్నాయని' అన్నారు. జిల్లాలోని వంశధార నదీ జలాలను ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని బహుదా నదికి అనుసంధానం చేయడం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు.

ఫీజుల గడువు పెంపు

టెక్కలి : సార్వత్రిక విద్యా పరిషత్ ఓపెన్ పది, ఇంటర్‌లో ప్రవేశం పొందాలనుకునే వారికి చివరి అవకాశంగా ఈ నెల 25లోగా అపరాధం రుసుంతో ఫీజులు చెల్లించుకోవాలని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు అపరాధ రుసంతో ప్రవేశం పొందేందుకు అభ్యర్థులకు అవకాశం కల్పించామన్నారు. నేరుగా స్టడీ సెంటర్‌కి వచ్చి ఫీజులు చెల్లించుకోవచ్చునని తెలిపారు.

మానవత్వాన్ని చాటుకున్న జెసి

వికలాంగునితో మాట్లాడుతున్న జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

శ్రీకాకుళం అర్బన్: రెండు కాళ్లు లేకుండా వికలాంగుడు మారుమూల గ్రామం నుంచి పాక్కుంటూ కలెక్టరేట్ వచ్చాడు. ఆయనను చూసిన జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ చలించిపోయారు. మంగళవారం ఉదయం దైనందిన విధుల్లో ఉన్న ఆయన వెబ్ నార్, విజిటర్ల రాక పోకలతో బిజీగా గడుపుతున్నారు. తన ఛాంబరులోని ఆయనకు వరండాలో వేచి ఉన్న వికలాంగుడు వెబ్‌కాం ద్వారా కంటపడ్డాడు. అతని పేరు లోకం సూర్యనారాయణ. సుమారు 50 ఏళ్ల వయసు ఉన్న ఆయనకు రెండు కాళ్లు లేవు. అనారోగ్యంతో రెండు కాళ్లు చచ్చుబడిపోవడంతో ఆయన పాక్కుంటూ తన నిత్యకృత్యాలను నెరవేర్చు కుంటున్నాడు. ఆయన స్వస్థలం శ్రీకాకుళం మండలం పొన్నాం. ఆర్థికంగా పేదరికంలో ఉన్న అతను ఎవరెవరినో అడిగి కలెక్టరేటు వరకు చేరుకున్నాడు. పాక్కుంటూనే మెట్ల పైనుంచి జెసి ఛాంబరు వద్దకు చేరుకున్న అతని దయనీయ పరిస్థితిని గమనించిన ఆయన బయటకు వచ్చి ఆయన క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. పక్కనే కూర్చొని ఏ సాయం కోసం ఇంత దూరం వచ్చావని ప్రశ్నించారు. రెండు చక్రాల కుర్చీ కావాలని సూర్యనారాయణ కోరారు. వెంటనే స్పందించి వికలాంగుల శాఖ ఎడి కవితకు ఫోన్‌లో మాట్లాడారు. రెండు చక్రాల కుర్చీతో పాటు తన వద్ద ఉన్న కొంత నగదు దారి ఖర్చుల కోసం అందజేసి మానవత్వం చాటుకున్నారు.

డిఇఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి- మందస

విద్యార్థులపై ఒత్తిడి లేకుండా అపార్ నమోదు చేయించేందుకు కృషి చేయాలని డిఇఒ తిరుమల చైతన్య సూచించారు. మందస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వలసలు వెళ్లిన విద్యార్థుల కూడా అపార్ నమోదుయ్యే విధంగా చేస్తామన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ఈయనతో పాటు ఎంఇఒలు లక్ష్మణరావు, భాస్కరరావు, ఎంపిడిఒ పైల సూర్యనారాయణ ఉన్నారు.

దుప్పట్లను పంపిణీ వేణుగోపాల్

దుప్పట్లు పంపిణీ

శ్రీకాకుళం అర్బన్ జాప్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని ఖ్యాతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు సంఘ నాయకులు మంగళవారం దుప్పట్లు, స్వెట్టర్లు అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు కొంక్యాన వేణుగోపాల్, శాసపు జోగినాయుడు, జాప్ అధ్యక్షులు జి.షణ్ముఖరావు, ఖ్యాతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్రావణి, సంఘ సేవకులు కొంక్యాన మురళీధర్, గంజి ఎజ్రా, ఎం.వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

రిమ్స్ విద్యార్థికి అభినందనలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఎంపిక పత్రాన్ని అందజేస్తున్న వైద్యులు

డాక్టర్ ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ పరిధిలోని సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టెన్నిస్ టోర్నమెంట్‌కు రిమ్స్‌లో ఎంబిబిఎస్ రెండో సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థి సిహెచ్.ప్రభవ్ ఎంపికయ్యారు. రాజమండ్రి జిఎస్ఎల్‌లో ఈ నెల 11న నిర్వహించిన ప్రోబబుల్స్‌లో ఆయనను ఎంపిక చేశారు. ఈనెల 22 నుంచి 26 వరకు కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో నిర్వహించనున్న సౌత జోన్ టోర్నమెంట్‌కు ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ తరపున పాల్గొంటారు. ఈ సందర్భంగా రిమ్స్ ప్రిన్సిపాల్ వెంకటాచలం, స్పోర్ట్స్ ప్రెసిడెంట్ పి.పరశురాం, సెక్రటరీ ఎస్.నర్సింహమూర్తి, పీడీ గౌరునాయుడు పాల్గొన్నారు.

ముగ్గురు అరెస్టు

సోంపేట : అక్రమంగా నాటుసారా తరలించిన వ్యక్తి, మద్యం షాపులు నిర్వహిస్తున్న మరో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సిఐ బేబీ తెలిపారు. స్టేషన్ పరిధిలోని కుమ్మరిపేటలో 150 మద్యం బాటిళ్లతో ఎస్.లీలారాణి, ఎం.ఎస్.పల్లిలో ఐదు లీటర్ల నాటు సారాతో ఎన్.స్వప్న, మరో మహిళను పట్టుకుని అరెస్టు చేశామన్నారు. వీరిని సోంపేట మెజిస్ట్రేట్ ముందు హాజపరిచామని తెలిపారు. నాటుసారా అక్రమ రవాణా, బెల్ట్ షాపుల నిర్వహణపై సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు.

వ్యక్తికి గాయాలు

మెళియాపుట్టి : మెళియాపుట్టికి చెందిన బత్తుల నాగేశ్వరరావు సోమవారం రాత్రి సంభవించిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. బహిర్భూమికి మహేంద్ర తనయా నదికి వెళ్తున్నాడు. ఈ సమయంలో ద్విచక్ర వాహనదారుడు ఢీకొనడంతో గాయపడ్డాడు. వెంటనే కుటుంబ సభ్యులు శ్రీకాకుళంలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. ఎస్ఐ పి.రమేష్‌బాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డాగ్ సహాయంతో తనిఖీలు చేస్తున్న పోలీసులు

రైల్వేస్టేషన్‌లో తనిఖీలు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఎస్‌పి ఆదేశాల మేరకు సిఐ మీసాల చిన్నంనాయుడు ఆద్వర్యాన రైల్వే స్టేషన్, పురుషోత్తంపురంలో మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పూరీ నుంచి గుణుపూర్ వెళ్తేనన రైలులో అపరిచితులు, అనుమానాస్పద వ్యక్తుల బ్యాగ్‌లను నార్కొటిక్ డాగ్ సహాయం ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. గంజాయి, ఇతర ప్రమాదకర వస్తువులు తరలిస్తున్నదీ, లేనిదీ పరిశీలించారు. అలాగే పురుషోత్తపురంలో పలు ఇళ్లను తనిఖీ చేశారు. తరచూ ఒడిశా, ఇతర ప్రాంతాల నుంచి గంజాయితో అనే మంది పట్టుబడ్డారని, దీంతో గంజాయిపై గట్టి పెట్టామని సిఐ తెలిపారు. తనిఖీలో రూరల్ ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

'ఎండియు' అసోసియేషన్ ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న కలెక్టర్, జెసి

ప్రజాశక్తి- మెళియాపుట్టి

ఎండియు ఆపరేటర్ కుటుంబానికి అసోసియేషన్ ఆర్థిక సహాయాన్ని అందజేసి భరోసాగా నిలిచింది. మెళియాపుట్టి ఆపరేటర్ సాయిరాజ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో అతని కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఈ విషయం తెలుసుకొని ఎండియు ఆపరేటర్ల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు రౌతు సూర్యనారాయణ సాయిరాజు మృతిపై సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం మృతుడి భార్యకు కలెక్టరేట్‌లో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జెసి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ చేతుల మీదుగా రూ.70 వేలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, జెసి మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న తోటి ఆపరేటర్ కుటుంబాన్ని ఆర్థికసాయం చేసే ఆదుకోవడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో ఎండియూ ఆపరేటర్ల అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు హేమసుందర్, ఆమదాలవలస మండల ప్రెసిడెంట్ వరహాలు నరసింహులు పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి ఇందిరాగాంధీ

ఆమదాలవలస : విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న సత్యవతి

ప్రజాశక్తి- ఆమదాలవలస

బడుగు, బలహీన తరగతుల ఆశాజ్యోతి మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ అని మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి అన్నారు. మంగళవారం ఇందిరా గాంధీ 117వ జయంతి సందర్భంగా పట్టణంలోని గేటులోని ఇందిరా విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లఖినేని నారాయణరావు బస్వా షణ్ముఖరావు జి.దాలయ్య అప్పారావు బి.శ్రీనివాసరావు, చింతాడ అప్పారావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : అంతర్జాతీయ స్థాయిలో దేశ గౌరవాన్ని పెంచిన ఉక్కు మహిళ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అని నగర కాంగ్రెస్ అధ్యక్షులు రెల్ల సురేష్ స్థానిక ఇందిరా విజ్ఞాన భవనంలో మంగళవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆమె హయాంలో పేదరిక నిర్మూలన, ఎస్‌సి, ఎస్‌టిల అభ్యున్నతికి గరీబీ హటావో, బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు ఇందిరమ్మ ఇళ్ల వంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు కె.వి.ఎల్.ఎస్.ఈశ్వరి, ఎస్‌సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెంబూరు మధుసూదనరావు పాల్గొన్నారు.

పలాస : స్థానిక ఇందిరాగా కూడలి వద్ద ఇందిరాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు, బద్రి సీతమ్మ యాదవ్, డాక్టర్ సాహూ, ఆర్.బాబూరావు, సత్తు రమేష్, సోమేష్, యువరాజు పాల్గొన్నారు.

టెక్కలి : విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న పరమేశ్వరరావు

టెక్కలి : టెక్కలిలోని ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో నాయకులు కోత మధుసూదనరావు, పొట్నూరు ఆనందరావు, డి.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఇందిరాగాంధీ చిత్రపటానికి ప్రిన్సిపాల్ డాక్టర్ తెంబురు గోవిందమ్మ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో కళాశాల ఆధ్యాపకులు డాక్టర్ బేపల సతీష్‌కుమార్, లూక్‌పాల్ కందిగొళ్ల, రామారావు, నాగేశ్వరరావు, వాసుబాబు పాల్గొన్నారు.

టేకు దుంగలను సీజ్ చేసిన అధికారులు

టేకు దుంగలు సీజ్

ప్రజాశక్తి- బూర్జ

మండలంలోని డొంకలపర్త పంచాయతీ వైపర్తలో జిల్లా ఫారెస్టు, రెవెన్యూ అధికారులు అక్రమంగా తరలిస్తున్న టేకు దుంగలను సీజ్ చేశారు. గత నెల 17న వైపర్తకు చెందిన వ్యక్తి తన భూమిలోని 13 టేకు చెట్లు, కాలువ గట్టుపై ఉన్న మరో 13 టేకు చెట్లను నరికేశాడు. వాటిని దుంగలుగా కట్ చేసి తరలింపునకు సిద్ధం చేశాడు. సమాచారం అందుకున్న తహశీల్దార్, ఫారెస్టు అధికారులు సోమవారం రాత్రి టేక్ చెట్లను తరలింపును అడ్డుకున్నారు. కార్యక్రమంలో ఫారెస్టు సెక్షన్ అధికారి సాయిరాం పాత్రో, బీట్ ఆఫీసర్ భాష, అసిస్టెంట్ బిట్ ఆఫీసర్ జయరాం, విఆర్‌ఒ శ్రీనివాసరావు, సర్వేయర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్లాట్‌ఫారం పనులు పరిశీలన

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

పనులను పరిశీలిస్తున్న రామారావు

ఫిష్ ల్యాండ్ ఫ్లాట్ ఫారం నిర్మాణంతో మత్స్యకారులకు మేలు చేకూరుతుందని మండల మత్స్యకార నాయకులు వంక రామారావు అన్నారు. మండలంలోని హుకుంపేట సముద్ర తీరంలో ఉపాధి హామీలో నిర్మిస్తున్న ఫిష్ ల్యాండింగ్ ఫ్లాట్‌ఫారం పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు ఫ్లాట్ ఫారాలను నిర్మిస్తున్నామని తెలిపారు. మత్స్యకారులు వేటాడిన చేపలు ఒడ్డుకు చేర్చి మార్కెట్‌కు తరలించడానికి, చేపలు ఆరబెట్టడానికి ఫ్లాట్ ఫారాలు నిర్మిస్తున్నారని తెలిపారు. ఫాట్‌ఫారాల నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే గౌతు శిరీషకు కృతజ్ఞతలు తెలిపారు.

బాహుదాపై వంతెనను నిర్మించాలి

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం పట్టణంలో బాహుదా నదిపై కుప్పకూలిన రోడ్డు వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సీడ్ ఏపి చైర్‌పర్సన్ శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, వైసిపి నాయకులు నర్తు నరేంద్ర యాదవ్ అన్నారు. స్థానిక సూరంగి రాజా క్రీడా మైదానంలో వాకర్స్, పుర పెద్దలతో మంగళవారం చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంతెన కూలడంతో తాత్కాలిక ఉపశమనం కోసం బెల్లుపడా మీదగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నారని అన్నారు. కొత్త వంతె నిర్మాణానికి జాప్యమవుతుందని, నాయకులు చొరవ తీసుకుని నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం జాతీయ రహదారి నుంచి బెల్లుపడ మార్గంలో వాహనాలు రద్దీ పెరగడంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని చర్చించారు. కార్యక్రమంలో ఆర్మీ విశ్రాంత అధికారి సుమన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్‌తో మాట్లాడుతున్న శ్యామ్ ప్రసాద్‌రెడ్డి

సముదాయాలను వినియోగించుకోవాలి

టెక్కలి: ఉపాధ్యాయుల బోధనలో నైపుణ్యాలు పెంపొందించేందుకు దోహదపడే పాఠశాలల సముదాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ దల్లి తులసీరావురెడ్డి సూచించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన తెలుగు సబ్జెక్టు, మండలంలోని నర్సింగపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయుల సముదాయాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు నూతన ఒరవడులను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సముదాయాల్లో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో వినియోగం పడేలా చూడాలన్నారు. హెచ్‌ఎం దాసరి నాగభూషణం, డొంకాన పాపారావు, ఉపాధ్యాయులు కెల్ల గోపాలకృష్ణ, బొడ్డేపల్లి రామకృష్ణ, వెంకటరమణ, రాజా, కుప్పిలి ప్రకాష్, బి.నారాయణరావు త్రినాథరావు, కె.కె.రామిరెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

భోజనాన్ని వడ్డిస్తున్న ఎఎఫ్‌కెకె నాయకులు

ఖాదీ కార్మికుల వనభోజనం

ప్రజాశక్తి- పొందూరు

పొందూరు ఆంధ్రాఫైన్ ఖాదీ కార్మికాభివృద్ధి సంఘం (ఎఎఫ్‌కెకె) ఆధ్వర్యాన పొందూరు సమీపంలోని షణ్ముఖ తోటలో కార్తీక వనభోజనం మహోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘానికి చెందిన నేత, వడుకు కార్మికులు పాల్గొని నృత్యాలు, ఆటపాటలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గుంటుకు కామేశ్వరప్రసాద్, దండా వెంకటరమణ, సంఘం సిబ్బంది, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

పనులను పరిశీలిస్తున్న నాయకులు

లావేరు : గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎచ్చెర్ల ఎఎంసి మాజీ చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర అన్నారు మండల కేంద్రం లావేరులో పల్లెపండగలో భాగంగా సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో గ్రామాలాభివృద్ధి దారుణంగా కుంటుపడిందన్నారు. రాష్ట్రాని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు కృషి చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు నియోజకవర్గ అభివృద్ధికి పనిచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు లంకలపల్లి శ్రీనివాసరావు, ఎం.అనిల్ కుమార్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

ప్రజాశక్తి- ఆమదాలవలస

పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని పురపాలక సంఘ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ అన్నారు. ప్రపంచ టాయిలెట్స్ డే సందర్భంగా పురపాలక సంఘంలో ఉత్తమ సేవలందించిన పారిశుధ్య కార్మికులు జి.శ్రీనివాసరావు, జమ్మన వాసుదేవరావు, జల్లేపల్లి వాసుదేవరావులను దుశ్శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ప్రతిఒక్కరూ ఉండేటట్లు చూడాలన్నారు. తద్వారా ఎటువంటి రోగాలు దరి చేరవని పేర్కొన్నారు. అనంతరం పట్టణంలోని పంతులుపేట, లక్ష్మడుపేటలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్‌ను ఎఇ జాన్సన్ తనిఖీ చేసి పరిశుభ్రం చేయించారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎఇ ఎపి జాన్సన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తమ్మినేని గోవిందరావు, మున్సిపల్ సిబ్బంది పెంటయ్య, రవి, బొడ్డేపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆమదాలవలస : సన్మానిస్తున్న కమిషనర్ బాలాజీప్రసాద్

రణస్థలం: అక్కడ అంతా సమానమే. అధికారులు, పారిశుధ్య కార్మికులు (క్లాప్‌మిత్రలు) కలిసి కాఫీ తాగుతూ మాట్లాడుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, జడ్‌పిటిసి టొంపల సీతారాముడు, మండల ప్రత్యేకాధికారి ఐ.వి.రమణ, ఎంపిడిఒ ఎం.ఈశ్వరరావు, మండల ఎఒ ఎం.ధనుంజయరావు, పంచాయతీ అధికారి బలివాడ ప్రకాశరావు, సర్పంచ్ భవిరి రమణ, శానిటేషన్ మేస్త్రి పాణి కుమార్ పాల్గొన్నారు.

పొందూరు: బహిరంగ మలవిసర్జన నిర్మూలించాలని మండల ప్రత్యేకాధికారి కె.లోకేష్ అన్నారు. పొందూరు మండల కేంద్రంలో మంగళవారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ మలవిసర్జన సాంఘిక దురాచారమని, ప్రతిఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించాలని సూచిస్తూ... నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మీసాల మన్మథరావు, తహశీల్దార్ వెంకటేష్, సర్పంచ్ రేగడి లక్ష్మి, ఎంఇఒ-2 పట్నాన రాజారావు, ఇఒపిఆర్‌డి పి.సింహాచలం, ఇఒ మోహన్‌బాబు పాల్గొన్నారు.

పొందూరు : ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

బాణసంచాను స్వాధీనం చేసుకున్న పోలీసులు

బాణసంచా స్వాధీనం

ప్రజాశక్తి- పలాస

కాశీబుగ్గ గణపతి లాడ్జి సమీపంలో వాహనంలో నలుగురు వ్యక్తులు రూ.2.24 లక్షలు విలువ చేసే బాణసంచాను అక్రమంగా తరలిస్తుండగా మంగళవారం పట్టుకొని స్వాధీనం చేసుకున్నామని కాశీబుగ్గ మెట్ట చంద్రరావు తెలిపారు. విజయనగరం జిల్లా తెర్లాంకు చెందిన సాయి దిలీప, జి.సిగడాంకు చెందిన కంచరాన అన్నారావు, పోలాకి విజయ్, కాశిబుగ్గ తిలక్ నగర్ చెందిన యుగంధర్ నలుగురు కలిసి వాహనంలో అక్రమంగా తరలిస్తున్నారని అన్నారు. సమాచారం అందుకున్న సిబ్బంది దాడులు నిర్వహించి బాణసంచాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న గాంధీ

సచివాలయ తరలింపుపై
న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని చింతలపేట పంచాయతీ పరిధిలోని దండేవలసలో ఉన్న సచివాలయ తరలింపుపై ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని సువ్వారి గాంధీ అన్నారు. పట్టణంలోని బొడ్డేపల్లిపేటలో ఉన్న తన కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం సుపరి పాలన అందించాలన్న ఉద్దేశంతో మండలంలోని చింతలపేట, బొబ్బిలిపేట పంచాయతీలకు మధ్యలో ఉన్న దండేవలసలో రెండువేల జనాభాకు ఒక సచివాలయాన్ని నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ భవనాలను మూసివేసి చింతలపేటకు తరలించుకుపోవడం సహేతుకం కాదని అన్నారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి తప్పుడు నివేదికలు ఉన్నతాధికారులకు అందించి సచివాలయం వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను దండేవలసకు తరలించుకుపోవడంపై సోమవారం జిల్లా కేంద్రంలో మీకోసంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. కార్యక్రమంలో సువ్వారి అనిల్ కుమార్, పేడాడ వైకుంఠరావు, అన్నెపు సూరిబాబు, పోతురాజు సూర్యారావు, ఎ.విజయరమణారావు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

పలాస : కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఎఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మాధవరావు డిమాండ్ చేశారు. మండలంలోని సూదికొండ సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని తక్షణమే అమలు చేయాలన్నారు. జీడి, మామిడి పంటలకు ఇన్స్యూరెన్స్ ప్రభుత్వమే చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు జిల్లా కన్వీనర్ జుత్తు వీరాస్వామి అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బంగ్లా కుమార్ సహాయ కార్యదర్ సవర సోమేశ్వరరావు సంతోష్ వెంకటేష్ రామారావు పాల్గొన్నారు

అవగాహన కల్పిస్తున్న సంధ్యారాణి

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి- ఆమదాలవలస

సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డిసిసిబి బ్యాంకు మేనేజర్ డి.సంధ్యారాణి అన్నారు. పురపాలక సంఘం పరిధిలోని 23వ వార్డు లక్ష్మడుపేటలో స్వయం సహాయక సంఘ సభ్యులకు యూనియన్ బ్యాంకు సౌజన్యంతో ఎస్ఎస్‌టి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యాన ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పొదుపు ప్రాముఖ్యతను తెలుసుకొని పొదుపు చేయాలని మహిళలకు సూచించారు. బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని ఎవరైనా ఫోన్ చేసి ఎటిఎం పిన్ కార్డు, బ్యాంకు ఎకౌంట్ తదితర వివరాలను ఎవరైనా అడిగితే అటువంటి వారికి వివరాలు చెప్పవద్దని అన్నారు. బ్యాంకు అధికారులు ఎవరూ ఫోన్‌లో చేసి వివరాలు అడగరని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారి సువ్వారి రవిబాబు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఎస్.శ్రీనివాసరావు, హెల్త్ సెక్రటరీ తులసిబాయ్, ఆర్‌పి జయమ్మ, వనజాక్షి, సిఫ్ఎల్ సిబ్బంది చిగురుపల్లి వెంకటేష్, బొడ్డేపల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న విద్యార్థులు

జాతీయ సమైక్యతని చాటాలి

ప్రజాశక్తి- టెక్కలి

విద్యార్థి దశ నుంచే జాతీయ సమైక్యతపై అవగాహన అవసరమని టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తెంబూరు గోవిందమ్మ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మంగళవారం జాతీయ సమైక్యతా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ సంస్కృతి, సాంప్రదాయాలు చాటాల్సిన అవసరం ఉందన్నారు. యువకులంతా స్నేహ భావ పూర్వక వాతావరణం మధ్య జీవించాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సంస్కృతి ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బేపల సతీష్‌కుమార్, జాతీయ సేవా విభాగం ఆదికారి లూక్‌పాల్, కందిగొళ్ల, వాసుబాబు, కసవయ్య, రాంబాబు, జగన్నాథం పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రంజిత్

సత్ప్రవర్తన కలిగి ఉండాలి

ప్రజాశక్తి- పోలాకి

విద్యార్థులు మంచి ప్రవర్తన కలిగి ఉండాలని ఎస్ఐ జి.రంజిత్ సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంకల్ప దీక్షలో భాగంగా విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశలో చెడు అలవాట్లకు లోనైతే వారి జీవితమే నాశనం అయిపోతుందని అన్నారు. అందుకు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల రూపంలో నిధుల స్వాహా

- అధికారుల బంధువులకు సిసి రోడ్డు పనులు అప్పగింత
- టెండర్లకు అవసరం లేకుండా ప్రణాళిక

ప్రజాశక్తి- శ్రీకాకుళం

ప్రభుత్వం మారినా వైసిపి నాయకులు, మండల పరిషత్ అధికారులు కుమ్మక్కై నిధులు కైంకర్యం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఆరు నెలలు గడుస్తున్నా ఆ మండలంలో ఇంకా వైసిపి నాయకులు, అప్పటి అధికారులే చక్రం తిప్పుతూ దోచుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రూ.5 లక్షలు దాటితే టెండర్లకు వెళ్లాలని రూ.1.5 లక్షలు, రూ.2 లక్షలు, రూ.3 లక్షలు చొప్పున ముక్కలు చేసి పనులను విభజించారు. వాటిలో కొన్ని మండల పరిషత్ అధికారులకు ఇచ్చి... మిగిలినవి తమకు తల ఊపిన వారికి అప్పగించారు. అయితే వీరికి ఇంజినీరింగ్ అధికారులు సైతం వత్తాసు పలికి చిన్న పనికి అధిక ధరతో మొత్తంలో ప్రణాళికలు వేసుకొని సిద్ధమయ్యారని ఆరోపణలు పెద్దఎత్తున వినిపిస్తున్నాయి.

ఎచ్చెర్ల మండల పరిషత్ కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో మండల సాధారణ నిధులు రూ.39 లక్షలు, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.60 లక్షలు మొత్తం కలుపుకొని రూ.90 లక్షలతో పనులు చేపట్టేందుకు తీర్మానం చేశారు. వీటిలో రూ.39 లక్షలతో 13 పనులు, రూ.60 లక్షలతో 23 పనులుగా విభజించారు. అయితే రూ.99 లక్షల నిధులతో చేపట్టిన పనుల్లో రూ.ఐదు లక్షల దాటితే టెండర్లకు వెళ్లాలని రూ.1.5 లక్షలు, రూ.2 లక్షలు రూ.3 లక్షలు చొప్పున విభజించుకున్నారు. గత వైసిపి పాలనలో తమకు అన్ని రకాలుగా సహకరించిన అనుకూలంగా ఉన్న అధికారులకు కృతజ్ఞత చాటేందుకు ఆ మండల స్థాయి నేత కొంతమందికి వీటిలో కొన్ని పళ్లు అప్పగించి ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చాలని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

మండల పరిషత్‌లో ఓ అధికారి గడిచిన ఐదేళ్ల నుంచి పనిచేస్తున్నారు. ఈయన ఉద్యోగ సంఘం జిల్లా నేతగానూ ఉన్నారు. అయితే ఈయన కృతజ్ఞత చాటేందుకు మండల స్థాయి నేత రూ.5 లక్షలు పనులు అప్పగించి పెద్ద మొత్తంలో ఆర్థిక ప్రయోజనం చేకూర్చారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ఈ రోడ్డుకు అంత ఖర్చు కాకపోయినా అధిక రేట్లతో ఇంజినీరింగ్ అధికారులు సైతం ప్రణాళిక వేశారని ప్రజలు గుసగుసలాడుతున్నారు. లావేరు మండలానికి చెందిన ఒక కాంట్రాక్టర్‌ను పెట్టుకుని రూ.5 లక్షల సిసి రోడ్డు పనులు మూడు పనులుగా విభజించి ఇప్పటికే పనులు పూర్తి చేశారు. అయితే వీటిలో ఎంపిడిఒ కార్యాలయం నుంచి మహిళ ప్రాంగణం వరకు ఒకే రోడ్డు అయినా దీనిని రూ.2 లక్షలు, రూ 1.5 లక్షలుగా విభజించి రోడ్డు వేశారు. ఈ రోడ్డు నిర్మాణంలో స్థానిక ప్రభుత్వ కార్యాలయ నిధులు వినియోగించారని మండల పరిషత్ సిబ్బందిని పనులకు వినియోగించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం ఇవేమీ చేయకూడదు. కానీ, ఆ అధికారికి ఇదేమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు.

ఎంపిడిఒ కార్యాలయం నుంచి మహిళా ప్రాంగణం వరకు నిర్మించిన సిసి రోడ్డు

రూ.99 లక్షలతో చేపడుతున్న పనులు పంచాయతీరాజ్ అధికారులు అధిక ధరతో ప్రణాళికలు వేశారని విమర్శలు వినిపిస్తున్నాయి. రామజోగిపేటలో చిన్న చిన్న కలవుట్లకు రూ.2 లక్షలు చొప్పున రూ.4 లక్షలుగా ఇంజినీరింగ్ అధికారులు ప్రణాళికలు వేశారు. వాస్తవానికి అంత మొత్తం నిధులు అవసరం లేదన్న అభిప్రాయాలు అధికారుల్లోనే వ్యక్తమవుతున్నాయి.

జిల్లా అధికారులు, స్థానిక ఎమ్మెల్యే చెప్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మండల పరిషత్ నిధులతో చేపడుతున్న పనులకు కొన్ని రోజులు ఆగాలని, ఎటువంటి పనులు చేపట్టవద్దని ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు అధికారులకు తెలియజేశారు. జిల్లా అధికారులు సైతం మండల స్థాయి అధికారులను పిలిపించి రూ.5 లక్షలు దాటితే టెండర్‌కు వెళ్లాలని చెప్పారు. దాన్ని తప్పించుకునేందుకు ఈ విధంగా చిన్న చిన్న ముక్కలుగా విభజించటం ఏంటని ప్రశ్నించి పనులు ఆపాలని ఆదేశించారు. చింత చచ్చినా పులుపు చావదు అన్నట్లుగా అప్పటి వైసిపి పాలనలో ఉన్న అధికారులు ఆ నేతలకు వంత పాడుతూ పనిని ఎంచక్కా కానిచ్చేశారు.

పోరాట స్ఫూర్తి కెరటం ఝాన్సీ లక్ష్మీబాయి

శ్రీకాకుళం అర్బన్ : విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న నిర్వాహకులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

దేశ తొలి స్వాతంత్ర్య పోరాటంలో ధైర్యసాహసాలు ప్రదర్శించి బ్రిటిష్ వారిని గడగడలాడించిన ధీరోదాత్తురాలు, పోరాట స్ఫూర్తి కెరటం ఝాన్సీ లక్ష్మీబాయి అని విగ్రహ దాతలు సువ్వారి గాంధీ, మేడూరి ప్రసాదరావు, నిష్టల నరసింహమూర్తి, పైడి హరనాధరావు, నటుకుల మోహన్ అన్నారు. నగరంలోని గాంధీ మందిరం స్వాతంత్ర్య సమరయోధులు సంఘ సంస్కర్తల స్మృతివనంలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా మంగళవారం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం అవధాన పండితులు పైడి హరనాథరావు లక్ష్మీబాయి కీర్తిని గానం చేశారు. కార్యక్రమంలో రాపాక ఎంపిటిసి మాజీ సభ్యులు పి.సూర్యారావు, పైడి విజయ్, ముళ్ల ధర్మారావు, పెంకి చైతన్య, మెట్ట అనంతంభట్లు, పందిరి అప్పారావు, ఉమాశంకర్, సువ్వారి రాజారావు, శాస్త్రి పాల్గొన్నారు.

పాతపట్నం : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర గురుకులం పాఠశాలలో ప్రిన్సిపాల్ వి.అర్చన అధ్యక్షతన ఝాన్సీ లక్ష్మీబాయ్ జయంతి వేడుకలు నిర్వహించారు. రామరాజు ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు, ఉపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, వి.సంధ్యారాణి, బి.భార్గవి, ఎస్.రాధ, బి.ప్రమీల, కె.కల్పన పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా లక్ష్మీబాయ్ చిత్రపటానికి స్కూల్ చైర్మన్ డి.కృష్ణమూర్తిరెడ్డి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజర్ కె.సి.పూర్తి, ఉపాధ్యాయులు సురేఖ పట్నాయక్, పద్మజ, శాంతి ఇంటరాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ పి.తేజస్, సెక్రటరీ మోహన్, ప్రియా వైస్ ప్రెసిడెంట్ జిహారిక, జాయింట్ సెక్రటరీ డి.హర్షవర్ధన్‌రెడ్డి, ఎస్.పి.ఎల్.జోత్స్న పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న కృష్ణమూర్తిరెడ్డి

ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు నెలకొల్పాలి

లావేరు: ఎచ్చెర్ల నియోజకవర్గంలోని లావేరు, జి.సిగడాం మండలాలు పూర్తిగా వ్యవసాయ ఆధారిత మండలాలని, అక్కడ వరి, మొక్కజొన్న పంటలపైనే రైతాంగం ఆధారపడి జీవనాన్ని సాగిస్తున్నారని ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు అన్నారు. ఈ మండలాల్లో ఫుడ్ ప్రోస్సింగ్ పరిశ్రమలను నెలకొల్పాలని కోరారు. మంగళవారం నిర్వహించిన అసెంబ్లీ సుమావేశంలో సభ దృష్టికి తీసుకెళ్లారు.

గర్భిణులకు సీమంతాలు

బూర్జ : మండలంలోని లక్కుపురం సత్యసాయి మందిరంలో మంగళవారం ఎంపిపి కె.దీప గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ గర్భంలో శిశువు పెరుగుదలకు, భవిష్యత్‌లో మానసిక పరిపక్వతకు పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం పరిశీలన

కోటబొమ్మాళి: జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆధార్ సేవలను విద్యార్థులు సద్వినియోగం కోవాలని ఎంపిడిఒ కె.ఫణీంద్రకుమార్ అన్నారు. ఈ మేరకు ఆధార్ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు. ఆపార్ కోసం ఆధార్ కార్డుపైన పుట్టిన తేదీ, పేరు, చిరునామా తప్పులు ఉంటే ఈ ఆధార్ కేంద్రంలో సరిచేసుకోవాలని సూచించారు.

వికలాంగులతో ముచ్చటిస్తున్న అధికారులు

భవిత కేంద్రం సందర్శన

పొందూరు: సమగ్ర శిక్షా అభియాన్ జిల్లా సహిత విద్య అసిస్టెంట్ కో-ఆర్డినేటర్, ఉమా, ఎంఐఎస్ ప్లానింగ్ కో-ఆర్డినేటర్ శోభాలు మంగళవారం స్థానిక భవితా కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వికలాంగ విద్యార్థులకు సమగ్ర శిక్షా అభియాన్ ద్వారా అందజేస్తున్న కార్యక్రమాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వికలాంగ విద్యార్థులతో ముచ్చటించారు. కార్యక్రమంలో సహిత విద్య ఉపాధ్యాయులు దినేష్, రాధారాణి పాల్గొన్నారు.

తిలక్ పరామర్శ

టెక్కలి రూరల్ : మండలంలోని వీరరామకృష్ణాపురానికి చెందిన బలగ గురయ్య, బలగ వీరన్నలు అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేరాడ తిలక్ మంగళవారం వారిని పరామర్శించారు. ఈయనతో పాటు నందిగాం మండల ఎంపిపి నడుపూరి శ్రీరామ్మూర్తి, టెక్కలి మండల నాయకులు బమ్మిడి తులసి, కర్ణిక జీవన్, పీత రమణబాబు, బలగ భుజంగరావు, సారవకోట పాపారావు, బలగ వెంకటరావు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న తిలక్

ఆరుతడి పంటల సాగుపై అవగాహన

సోంపేట : అవగాహన కల్పిస్తున్న ఎఒ నరసింహమూర్తి

ప్రజాశక్తి- సోంపేట

మండలంలోని గొల్లగండి, బారువ గ్రామాల్లో ఎఒ నరసింహమూర్తి ఆధ్వర్యాన మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఆరుతడి పంటల సాగుపై అవగాహన కల్పించారు. డిసెంబరు మొదటి వారంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది పవిత్ర, భారతి, రైతులు డి.సత్యనారాయణ, కె.సత్యం, టి.ధర్మారావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : మండలంలోని తూరుపురం, కోఠారి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ సహాయ సంచాలకులు కె.జగన్మోహనరావు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్తు వరప్రసాద్, మండల్ వ్యవసాయి అధికారి టి.భార్గవి, హార్టికల్చర్ ఎక్సటెన్షన్ ఆఫీసర్ బాలరాజు, అగ్రికల్చర్ అసిస్టెంట్ సోనియా, ఫిషరీస్ అసిస్టెంట్ ముబీన్ పాల్గొన్నారు.

మెళియాపుట్టి : మండలంలోని కోసమాల, రట్టి గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోందిలో రబీలో పండించే మినుము, పెసర, మొక్కజొన్న, వేరుశనగ, రాగి పంటల యాజమాన్య పద్ధతుల గురించి పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్.వి.మధుబాబు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్.దానకర్ణుడు, గ్రామ వ్యవసాయ సహాయకులు యమున, కూటమి నాయకులు అంకదల లోకనాథం, కట్టిరి ధర్మారావు, బొచ్చు తిరుపతిరావు, ప్రశాంత్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు బానిస కారాదు

పాతపట్నం : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సిఐ వి.రామారావు అన్నారు. స్థానిక కిరణ్మయి కళాశాలలో మంగళవారం సంకల్ప కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, ఆన్‌లైన్ మాసాలకు గురికావద్దని సూచించారు. అలాగే ఎస్ఐ బి.లావణ్య స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపైఅ వగాహన కల్పించారు.

పొందూరు: మత్తు, మాదక ద్రవ్యాలకు బానిస కారాదని ఎస్ఐ వి.సత్యనారాయణ అన్నారు. స్థానిక సిస్టమ్ కళాశాలలో మంగళవారం సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫార్మశీ విద్యార్థులతో మాట్లాడుతూ మత్తు, మాదకద్రవ్యాల వినియోగం ద్వారా ఎంతో మంది తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. రోడ్డు ప్రమాదాలపై జాగ్రత్తలను పాటించాలన్నారు. మైనర్లు వాహనాలు నడపడం నేరమని పేర్కొన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మొదలవలస మోహనరావు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

పొందూరు : మాట్లాడుతున్న ఎస్ఐ సత్యనారాయణ

పాతపట్నం : అవగాహన కల్పిస్తున్న సిఐ రామారావు

విద్యార్థుల సమస్యలపై రాజీ లేని పోరాటం

ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు

ప్రజాశక్తి- పలాస

విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్నామని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్సన్‌బాబు అన్నారు. స్థానిక కీర్తన హాల్‌లో ఆ సంఘం అధ్యక్షులు సిహెచ్.అధ్యక్షతన జిల్లా మహాసభలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యూనివర్సిటీల్లో మౌలిక వసతులు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, టీచింగ్ నాన్‌టీచింగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు. అనంతరం కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. 21 ఆఫీస్ బేరర్స్, ఏడుగురితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్.రాము, సిహెచ్.రవిలను ఎన్నుకున్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

29న 'చలో శ్రీకాకుళం'

ప్రజాశక్తి- పలాస

ఎస్‌సి, ఎస్‌టి వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 29న జరిగే చలో శ్రీకాకుళం కార్యక్రమం విజయవంతం చేయాలని ఎస్‌సి, ఎస్‌టి వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ప్రతినిధులు తప్ప పాపారావు, నగిరి తారకరామారావులు పిలుపునిచ్చారు. పలాస రైల్వే ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో చలో శ్రీకాకుళం పోస్టర్‌ను మంగళవారం విడుదల చేశారు. వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టు తీర్పుతో రాష్ట్ర ప్రభుత్వాలు అధికార దుర్వినియోగానికి పాల్పడి దళితుల ఐక్యత బలహీనపరిచే అవకాశం ఉందన్నారు. రాష్ట్రపతి తక్షణమే స్పందించి సుప్రీంకోర్టు తీర్పు రద్దుపరిచేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పోరాట కమిటీ ప్రతినిధులు కె.రవికుమార్, జి.సత్యనారాయణ, ఎం.జీవన్‌బాబు, బి.అప్పారావు, టి.తిరుపతిరావు, బి. ప్రేమ్‌చంద్, ప్రవీణ్, సంజీవ్, శంకరరావు పద్మలోచన, దుర్యోధనలు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న ప్రత్యేకాధికారి లోకేష్

'అపార్' నమోదు వేగవంతం

ప్రజాశక్తి- పొందూరు

మండలంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన అపార్ నమోదు పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి కె.లోకేష్ ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో అపార్ నమోదుపై మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 8 వేలు మంది విద్యార్థులకు గాను సుమారు 6 వేలు మంది విద్యార్థులు వివరాలు మాత్రమే పూర్తయ్యాయని అన్నారు. విద్యార్థుల జనన నివేదకలో తప్పులు ఉంటే వాటిని సరిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మీసాల మన్మథరావు, తహశీల్దార్ వెంకటేష్ రామానుజులు, ఎంఇఒ-2 రాజారావు, ఇఒపిఆర్‌డి సింహాచలం పాల్గొన్నారు.

గిడ్డంగులను ఏర్పాటు చేయాలని వినతి

పాతపట్నం : నియోజకవర్గంలో ఆహార ధాన్యాల నిల్వకు పాతపట్నం, హిరమండలం మార్కెట్ కమిటీ ఆవరణలో గిడ్డంగులను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కోరారు. ఈ మేరకు విజయవాడ సచివాలయంలో పౌర సరఫరాలు, ఆహారం, వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అత్యధిక గిరిజన జనాభా కలిగిన నియోజకవర్గం కావడంతో నిరుపేద గిరిజనులకు, ఇతరులకు తెల్ల రేషన్ కార్డులు స్థానంలో అంత్యోదయ, అన్నపూర్ణ కార్డులను మంజూరు చేయాలని విన్నవించారు.

వినతిపత్రం అందజేస్తున్న ఎంజిఆర్

అవగాహన కల్పిస్తున్న వైద్యులు ఉమాగౌరి

హోమియో వైద్యంపై అవగాహన

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

హోమియో వైద్య సేవలపై ఆశాకార్యకర్తలకు అవగాహన అవసరమని తెంబూరు హోమియో వైద్యులు ఉమాగౌరి సూచించారు. మండలంలోని మండలంలింగాలవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హోమియో వైద్య సేవలపై ఆశా కార్యకర్తలకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హోమియోలో అనేక దీర్ఘకాలిక వ్యాధులను నం చేయవచ్చునని అన్నారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు పవన్, తేజ, ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు అభినందనలు

ఇచ్ఛాపురం: నియోజకవర్గంలో నెలకొన్న ఇరిగేషన్ సమస్యలపై అసెంబ్లీలో ఎమ్మెల్యే బెందాళం అశోక్ ప్రస్తానించడం అభినందనీయమని రైతు కుల సంఘం ప్రతినిధులు జన్నేల న్రపసాదరావు, ఆసి చిరంజీవిలురెడ్డి, కుర్మారెడ్డి అన్నారు. ఈ మేరకు ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఇరిగేషన్ సమస్యలు పరిష్కారానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి పనులు వేగవంతమయ్యేలా చర్యలు కోరారు. వంశధార, బాహుదా నది అనుసంధానం పనులు కూడా వేగవంతంగా కార్యరూపం దాలిస్తే మరింత రైతాంగం సమస్యలు మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో చాట్ల లోహిదాసు, దక్కత విశ్వనాథ్‌రెడ్డి, దుర్గాసి పాపారావు, రఘు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అప్పలరాజు

దేవరాజు కుటుంబానికి అండగా ఉంటాం

ఇచ్ఛాపురం: వైసిపి నాయకులు కాళ్ల దేవరాజు కుటుంబానికి అండగా ఉంటామని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మంగళవారం నిర్వహించిన దేవరాజు సంతాప సభలో పాల్గొని మాట్లాడారు. వైసిపి బలోపేతానికి దేవరాజు చేసిన సేవలు కొనియాడారు. ఈ సంతాప సభలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, ఎంపిపి బోర పుష్ప, యాదవ సంఘ నాయకుడు నర్తు నరేంద్ర యాదవ్, ప్రకాశరావు పట్నాయక్, శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, జనసేన ఇన్‌ఛార్జి దాసరి రాజు, కాళ్ల ధర్మారావు, కడియాల ప్రకాశ్, దేవరాజురెడ్డి, కారింగ్ మోహనరావు పాల్గొన్నారు.